

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 173 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 05-01-2025 | పేజీలు : 6


# మేటి నగరంగా విశాఖపట్నం

- నేవీ విన్యాసాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మనవడితో కలిసి హాజరు
- హైకోర్టు సీజే ధీరజ్‌సింగ్ ఠాకూర్ కూడా..
- ఆకట్టుకున్న తూర్పు నౌకాదళ విన్యాసాలు





**విశాఖపట్నం, జనవరి 4 (జనస్వరం) :** దేశానికి ముంబై ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో.. ఏపీకి విశాఖపట్నం అలా ఆర్థిక రాజధానిగా, మేటి నగరంగా మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖను మారిటైమ్ గేట్‌వేగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నాలెడ్జ్ హబ్‌గా పేరు తీసుకువస్తామన్నారు. శనివారం విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ విన్యాసాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు, భార్య భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ ఆఖరి వరకూ ఉండి తిలకించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విశాఖపట్నం ఎప్పుడూ వస్తుంటానని, కానీ నేవీ ప్రదర్శన వీక్షించడం ఇదే మొదటిసారన్నారు. పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఆ దేశానికి చెందిన సబ్‌మెరైన్ ఘాజీ విశాఖపట్నం నగరాన్ని నాశనం చేయడానికి వస్తున్నప్పుడు.. దాన్ని ఇక్కడికి సమీపంలో తూర్పు నౌకాదళమే మట్టుబెట్టిందని గుర్తు చేశారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు తాను పది రోజులు ఇక్కడే ఉండి అన్నీ సరిచేశానని, ఆ సమయంలో నేవీ అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ నెల 8న ప్రధాని విశాఖలో రైల్వే జోన్ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. త్వరలో విశాఖకు మెట్రో రైలు కూడా వస్తుందన్నారు. గోదావరి జలాలను పోలవరం ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాదే అనకాపల్లి జిల్లాకు తీసుకువస్తామని, వచ్చే ఏడాది విశాఖపట్నం తెస్తామని ప్రకటించారు. తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ మాట్లాడుతూ, విశాఖ ప్రజలు నేవీ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని, వారి కోసమే ఈ విన్యాసాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నేవీకి ఎంతో సహకరిస్తోందని చెప్పారు.

**అద్భుతం.. అబ్బురం**

విశాఖ సాగర తీరాన తూర్పు నౌకాదళం ప్రదర్శించిన సాహస విన్యాసాలు అబ్బురపరిచాయి. ఆద్యంతం అద్భుతంగా సాగిన ప్రదర్శనలు చూపరుల కళ్లు తిప్పుకోనివ్వకుండా చేశాయి. మెరైన్ కమెండోలు ఆకాశం నుంచి ఎనిమిది వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో దిగడం, తీరంలో యుద్ధట్యాంకులు మోహరించడం తదితర విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వాస్తవానికి నేవీ డే సందర్భంగా డిసెంబరు 4న ఈ విన్యాసాల ప్రదర్శన పూరీ తీరంలో రాష్ట్రపతి ఎదుట నిర్వహించారు. విశాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా మరోసారి శనివారం సాయంత్రం ఇక్కడి ఆర్‌కే బీచ్‌లో ప్రదర్శించారు. విన్యాసాల్లో భాగంగా మెరైన్ కమెండోలు ఆకాశం నుంచి ఎనిమిది వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో వేదిక దగ్గర దిగి సీఎం చంద్రబాబునాయుడుకు జ్ఞాపికను బహూకరించడం విశేషంగా ఆకట్టుకుంది. అలాగే, యుద్ధనౌక ఐఎన్‌ఎస్‌పై నుంచి ప్రదర్శించిన లేజర్ షో, డ్రోన్లతో ప్రదర్శించిన వివిధ చారిత్రక చిహ్నాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాకూర్, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ మాదిరి హీరోలను రప్పించం!

- వారితో నమస్కారాలు పెట్టించుకోం
- సినీ పరిశ్రమంటే చంద్రబాబుకు గౌరవం
- 'బ్లాక్' నిరోధానికే టికెట్ల ధరల పెంపు
- నిర్మాతలకే కాదు.. వీటితో ప్రభుత్వానికీ
- 18 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం
- 'మెగా' కుటుంబానికి అహంకారం లేదు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు
- రాజమహేంద్రిలో 'గేమ్ చేంజర్' ఈవెంట్



**రాజమహేంద్రవరం, జనవరి 4 (జనస్వరం) :** సినిమా టికెట్ల ధరల పెంపుతో కేవలం నిర్మాతలకు మాత్రమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రతి టికెట్‌పై ప్రభుత్వానికి 18శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం సమకూరుతుందన్నారు. టికెట్ల ధర పెంపు డిమాండ్, సప్లయ్ ఆధారంగా జరుగుతుందని తెలిపారు. బ్లాక్ టికెట్ల విక్రయాలను నిరోధించేందుకు కూడా ఇది దోహద పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో తన సినిమా 'భీమ్లా నాయక్'కు టికెట్లు పెంచకపోగా తగ్గించేశారని తెలిపారు. సినిమా హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలని తాము కోరుకోబోమని, గతంలో ఎప్పుడూ ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా చేయాలనుకోలేదన్నారు. కానీ, గత ప్రభుత్వం(వైసీపీ) మాత్రం తాను అభిమానించే చిరంజీవితోపాటు ప్రభాస్, మహేశ్‌బాబు వంటి హీరోలను రప్పించుకుందని అన్నారు. తాము మాత్రం అలా కోరుకోలేదని చెప్పారు. "ఎక్కువమంది హీరోలు కూటమికి సపోర్టు చేయలేదు. అయినా మేం సినిమా పరిశ్రమకు రాజకీయ రంగు పులమం. మేం నిర్మాతలతో మాట్లాడతాం. వారిని గుర్తిస్తాం. టికెట్ ధరల పెంపు కోసం హీరోలు రావక్కర్లేదు. మేం అల్పస్థాయి వ్యక్తులం కాదు" అని పరోక్షంగా వైసీపీ హయాంలో అప్పటి సీఎం జగన్ చిత్ర పరిశ్రమకు చెందిన హీరోలతో వ్యవహరించిన తీరును డిప్యూటీ సీఎం తప్పుబట్టారు. తమకు సినిమా పరిశ్రమ మీద గౌరవం ఉందన్నారు. చంద్రబాబు నాలుగోసారి సీఎంగా ఉన్నారని, ఆయన ఇప్పటి వరకు చిత్ర పరిశ్రమకు దోహదపడ్డారు తప్ప ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. చిత్ర పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూడా తమకు ఇష్టం లేదన్నారు. టికెట్ల పెంపు అంశంపై ప్రతిసారీ తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరి జాతీయ రహదారి పక్కన శనివారం నటుడు రామ్‌చరణ్ నటించిన 'గేమ్ చేంజర్' చిత్రం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరయ్యారు. అదేవిధంగా గ్లోబల్ స్టార్, సినీ హీరో రామ్‌చరణ్, ప్రముఖ దర్శకుడు శంకర్, సంగీత దర్శకుడు తమన్, నటులు ఎస్‌జే సూర్య, శ్రీకాంత్ తదితర చిత్ర తారాగణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు.

**రాజకీయాలు చేయొద్దు..**

"సినిమాలు తీసేవాళ్లే మాత్రమే చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలి. సినిమాలు తీయని వాళ్లు మాట్లాడొద్దు. సినిమాలు తీయకుండా రాజకీయాలు చేసేవాళ్లు మాకు నచ్చరు. ఈ మాట నేను ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం తరపున చెబుతున్నా. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం పాటిస్తున్నాం" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సినిమాలను సామాజిక బాధ్యతతో తీయాలని సూచించారు. సినిమాలు తీసి, దాని సాధకబాధకాలు తెలిసిన వారితోనే తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. సినిమా టికెట్ల ధరల పెంపు వ్యవహారంపై హీరోలు కాకుండా నిర్మాతలు ముందుకు రావాలని సూచించారు. దర్శకుడు శంకర్ సామాజిక బాధ్యతతో సినిమాలు తీస్తారని పవన్ కల్యాణ్ కొనియాడారు. "ఆయన తీసిన సినిమా 'జంటిల్‌మెన్'కు నేను కూడా బ్లాక్‌లో టికెట్ కొనుక్కొని వెళ్లా. అదో సరదా. ఇలానే చాలామంది అభిమానులు తమకు ఇష్టమైన హీరో సినిమాలకు వెళ్తారు. వారి డబ్బులు 'బ్లాక్'లోకి వెళ్లకుండా నిర్మాతలకు, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రూపంలో వస్తేనే మంచిది" అని వ్యాఖ్యానించారు.

**ఈ సంస్కృతి సరికాదు..**

చిత్ర పరిశ్రమ అంతా గతంలో ఒకేలా ఉండేదని, 1990ల నుంచి టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ సంస్కృతి వచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. "ఈ వుడ్ కల్చర్ వద్దు. అంతా భారతీయ సినిమాగా ఉండాలి. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా విశ్వానికి చూపించాలి. నేనైనా, రామ్‌చరణ్ అయినా చిరంజీవి ఇచ్చిన ఊతంతోనే నిలబడగలిగాం. తండ్రి మెగాస్టార్ అయితే కొడుకు గ్లోబల్‌స్టార్ అయ్యాడు. 'గేమ్ చేంజర్' సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని వ్యాఖ్యానించారు. 'మెగా' కుటుంబంలో ఎవరికీ అహంకారం లేదని, ఎవరి పట్లా వివక్ష చూపదని అన్నారు. "వేరే హీరోలను ద్వేషించే కుటుంబం కాదు మాది. ఒక హీరో సినిమా పోవాలని కూడా కోరుకోం. అందరూ బాగుండాలనే ఆలోచనను మా నాన్న నేర్పారు. సర్వేజనా సుఖినోభవంతు అని చెప్పారు" అన్నారు. "మహానుభావుడు ఎన్టీఆర్ నుంచి ఎన్నో నేర్చుకోవాలి. కోట శ్రీనివాస్ వంటి నటులు ఎన్ని విమర్శలు చేసినా, షూటింగ్‌లో కలిసినప్పుడు మాత్రం.. 'ఏం బ్రదర్ ఎలా ఉన్నార'ని ఎన్టీఆర్ కుశల ప్రశ్నలు వేసేవారు. కృష్ణ కాంగ్రెస్ పార్టీలో ఉన్నా, ఇద్దరూ కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా మాట్లాడుకునేవారు. అలా చిత్రపరిశ్రమ ఔనత్యాన్ని పెంచాలి" అని పవన్ హితవు పలికారు.


**ఉపాధి చూపండి..**

రాష్ట్రంలో ఉన్న ప్రకృతి అందాలను, మంచి ప్రాంతాల(లోకేషన్లు)ను సినిమాల్లో చూపించాలని పవన్ కల్యాణ్ సూచించారు. "గోదావరి జిల్లాలు, రాయలసీమ వంటి ప్రాంతాల్లో స్టంట్ స్కూళ్లు పెట్టాలి. స్టూడియోలు పెట్టాలి. స్క్రీన్‌ప్లే ఎలా రాయాలో నేర్పాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు, డైరెక్టర్లు ఎలా కావాలో నేర్పాలి. డిజైనింగ్, ఫిల్మ్‌మేకింగ్ స్కూళ్లు పెట్టాలి. ఈ ప్రాంత యువతకు ఉపాధి కల్పించాలి" అని సూచించారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నం చేయాలని నిర్మాత దిల్ రాజును కోరారు.

"అడగ్గానే టికెట్ల ధరలు ఎందుకు పెంచారని, ఎందుకు పెంచాలని కొందరు అడుగుతుంటారు. సినిమాకు 'డిమాండ్-సప్లయ్' సూత్రం వర్తిస్తుంది. సినిమా విడుదలైన మొదటి రోజే చూడాలనుకోవడం డిమాండ్. ఇవాళ తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. దానికి తగ్గట్లు సినిమాలు ఉండాలి. సినిమాలు అలా తీయాలంటే డబ్బు కావాలి. అందుకే టికెట్ల ధరలు పెంచాలని కోరతారు"

**- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 01 జనవరి 2025,

తిథి : శుద్ధ పాడ్యమి (తె.03:25వ.కు), శుద్ధ విదియ (02తా తె.02:26 వ.కు), నక్షత్రం : ఉ/షాఢ (రా.11:48వ.కు),

బ్రహ్మ ముహూర్తం : తె.04:55ల తె.05:43

రాహుకాలం : మ.12:01ల మ.01:23,

యమగండం : ఉ.07:54 ఉ.09:16,

వర్జ్యకాలం : ఉ.08:01ల ఉ.09:16,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 01 జనవరి 2025

ఫజర్ : తెల్లవారుజామున గం. 05:29

సూర్యోదయం : ఉదయం గం. 06:44

జొహర్ : మధ్యాహ్నం గం. 12:24

అసర్ : సాయంత్రం గం. 03:38

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:02

ఇష : రాత్రి గం. 07:18





జన స్వరం
**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# మాటల్లోనే కంచుకోట.. అంతా డొల్ల

### పశ్చిమాన.. జగన్ పార్టీకి దిక్కెవరు?

వైసీపీకి కంచుకోట లాంటి ఆ నియోజకవర్గంలో రెండుసార్లు గెలిచినా.. ప్రస్తుతానికి మాత్రం నాయకుడి లోటు ఏర్పడిందంట. 2014, 2019 ఎన్నికల్లో పట్టు నిలుపుకున్న స్థానంలో ఓటమి తర్వాత.. శ్రేణులను నడిపించే నేత లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందట. రాష్ట్ర నడిబొడ్డున నగరంలో పట్టు బిగించిన ఆ నియోజకవర్గాన్ని నడిపించే నేత ఎవరనే అని చర్చ జోరుగా సాగుతోందట. ఇంత ఇంట్రడక్షన్ ఇచ్చిన.. ఆ నియోజకవర్గం ఏది? అక్కడ బలమైన నేత లేకపోవటానికి కారణాలేంటి? విజయవాడ పశ్చిమ వైసీపీలో నాయకత్వ లేమి.. ఆ పార్టీ శ్రేణుల్ని ఆందోళనకు గురి చేస్తుందట. రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ పశ్చిమలో రెండుసార్లు వైసీపీ జెండా ఎగరవేసినా.. ప్రస్తుతానికి నడిపించే నాయకుడు లేక ఆ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొందట. గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలవడం.. రెండు పర్యాయాలుగా జరిగిన ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకు భిన్నంగా బెజవాడ పశ్చిమ నియోజకవర్గంలో రిజల్ట్ రావడంతో ఆ పార్టీ భవితవ్యంపై చర్చ జోరుగా సాగుతోందట. నియోజకవర్గానికి వైసీపీకి కంచుకోటగా భావిస్తున్న వేళ.. నియోజకవర్గంలో అతి సామాన్యుడిని నిలబెట్టినా సీటు కైవసం చేసుకుంటామని భావించిన వైసీపీకి.. చివరకు నిరాశే మిగిలింది. దీంతో ఎన్నికల తర్వాత అయినా పార్టీకి పునర్వైభవం వస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్న వేళ.. నడిపించే నాయకుడు లేక.. నువు లేక అనాథలం అన్నట్లుగా పరిస్థితి మారిందనే టాక్ నడుస్తోంది. నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాల నేపథ్యంలో వైసీపీ నేతలను ఏకథాటిపైకి తెచ్చే నాయకుడు ఎవరూ లేరని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయట. విజయవాడ పశ్చిమ వైసీపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంగా రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. పార్టీని భుజాన వేసుకుని నడిపించే నాయకుడు లేకపోవడంతో.. నియోజకవర్గంలోని కీలక నేతలు కూటమి పంచన చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారట. ఇప్పటికే వైసీపీకి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో భేటీ కావడం పశ్చిమ వైసీపీని.. ఓ కుదుపు కుదిపింది. దీంతో ఆ ఎనిమిదిమందిని బుజ్జగించి.. పార్టీని భుజాన వేసుకునే స్థాయి నేత లేరంటూ వార్తలు గుప్పుమంటున్నాయి. ఎవరికి వారే.. యమునా తీరే అన్నట్లుగా వ్యవహారం మారిందని.. ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో తెలియటం లేదని శ్రేణుల్లో చర్చ సాగుతోందట. 2014 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గాలి బలంగా వీచినా.. పశ్చిమ నియోజకవర్గ నుంచి అప్పటి వైసీపీ అభ్యర్థికి బరిలోకి దిగిన జలీల్ ఖాన్ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో బరిలో దిగిన వెల్లంపల్లి శ్రీనివాస్ విన్ అయ్యారు. 2024లో మాత్రం.. రెండు పర్యాయాలుగా జరిగిన ఎన్నికలకు భిన్నంగా.. 47 వేల మెజారిటీతో కూటమి అభ్యర్థి సుజనా చౌదరి విజయం సాధించారు. దీంతో ఎన్నడూ లేని విధంగా.. ఎప్పుడూ చూడని విధంగా బెజవాడ పశ్చిమాన ఫలితాలు తారుమారవడంతో.. ఫ్యాన్ పార్టీ భవిష్యత్.. ఆ పార్టీ నేతల్లో ఆందోళనకు గురి చేస్తోందట. ఇదంతా ఒక ఎత్తు అయితే.. పశ్చిమ వైసీపీకి నాయకుడు ఎవరనేది పార్టీ నేతలను వేధిస్తున్న ప్రశ్నగా మారింది. ఒకవైపు పార్టీ ఫిరాయింపులు.. మరోవైపు కేసుల భయంతో వైసీపీ నేతలంతా.. అడుగు బయట పెట్టలేని పరిస్థితి నెలకొందట. ప్రస్తుతం నియోజవర్గంలో అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆసిఫ్, మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఎన్నికల ముందు జనసేన నుంచి వైసీపీలోకి వచ్చిన పోతిన మహేష్.. కీలకంగా ఉన్నారు. ఇదే నియోజకవర్గానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్.. ప్రస్తుతం సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మరోసారి ఇక్కడకు వస్తారా లేదా అనే చర్చ జోరుగా సాగుతోందట. నియోజకవర్గంలో అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆసిఫ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఇద్దరూ సౌమ్యులుగా పేరు తెచ్చుకున్నారట. పశ్చిమలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరూ పార్టీ బాధ్యతను భుజాన వేసుకొని నడిపించే అవకాశం లేదని సొంతపార్టీలోనే అభిప్రాయం వ్యక్తమవుతున్నాయట.



## ఎడిటోరియల్

ఎన్నికల ముందు వైసీపీ గూటికి చేరిన పోతిన మహేశ్.. తనకు పార్టీలో ఏ బాధ్యతలు లేవు కాబట్టి పశ్చిమ నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తే.. స్వీకరించేందుకు సిద్దంగా ఉన్నానని అధిష్టానానికి సంకేతాలు పంపించారు. రాష్ట్ర నడిబొడ్డున.. అందునా రాజధానికి కేంద్రంగా వైసీపీకి కంచుకోటగా ఉన్న నేపథ్యంలో ఆ బాధ్యతలను ఎవరికి అప్పగిస్తారనే ఉత్కంఠ నెలకొంది. 19 కార్పొరేటర్లు గెలిచిన చోట.. వైసీపీని గాడిలో పెట్టాలంటే కూటమిలో ఉన్న మూడు పార్టీలను ఎదుర్కొనే సత్తా ఉన్న నాయకుడు కావాలని శ్రేణులు కోరుకుంటున్నారట. నియోజకవర్గంలోని అటు మైనారిటీలు.. ఇటు బీసీలను కలుపుకుని వెళ్లడం సహా కూటమి పార్టీ వ్యూహాలకు చెక్ పెట్టే వారిని నియమించాలనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి తరుణంలో పార్టీ అధినాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోననే చర్చ జోరుగా సాగుతోంది. ఏదేమైనా.. బెజవాడ పశ్చిమ వైసీపీలో ప్రస్తుతం నిస్తేజం నెలకొందనే టాక్ నడుస్తోంది. ఈ నియోజకవర్గంలో బీజేపీ.. పాగా వేయడం.. వైసీపీకి తలనొప్పిగా మారిందట. మూడు పార్టీల వ్యూహాలను ఎదుర్కోవాలన్నా.. క్యాడర్‌ను సరైన రీతిలో నడిపించాలన్నా.. గట్స్ ఉన్న నేతకే అవకాశం ఇవ్వాలని వైసీపీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. నాడు పార్టీకి కంచుకోటగా ఉన్న చోట.. పునర్ వైభవం వచ్చే అవకాశం అయితే కనిపించట్లేదు.. దానికి కారణం నియోజకవర్గంలో అభివృద్ధి చేయకపోవడమే అంటూ అక్కడి ప్రజలు అంటున్నారు.



జమ్ము సాయి కల్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం : నవీన్



**జగ్గంపేట, జనవరి 4 (జనస్వరం) :** దాన గుణం కలిగిన డొక్కా సీతమ్మ పేరుతో జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేయడం జరిగిందని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని నవీన్ ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దుతామన్నారు. అందులో భాగంగానే గత ప్రభుత్వం అప్పటి సీఎం పేరుతో పెట్టిన పథకాల పేర్లకు స్వస్తి పలుకుతున్నామన్నారు. దాన గుణం సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేకమందికి అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణ అని, ఆమె పేరును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించడం సీఎం చంద్రబాబు ఆచరణలో తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టీడీపీ నాయకులు తోట గాంధీ, చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, దేవరపల్లి మూర్తి, మాజీ ఎంపీపీ కంచమర్తి రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**వేంపల్లి, జనవరి 4 (జనస్వరం) :** మండలంలోని స్థానిక గవర్నమెంట్ ఉర్దూ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేస్తుందని తెలిపారు. కళాశాలకు సంబంధించిన సకల సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అయన ఆకాక్షించారు.

## షెడ్యూల్డ్ కులాల జాబితా ప్రచురణ



**దెందులూరు, జనవరి 4 (జనస్వరం) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో మూడు సచివాలయాలకు సంబంధించి షెడ్యూల్డ్ కులాల జాబితా ప్రచురించడం జరిగిందని గ్రామ కార్యదర్శి అనూష అన్నారు. శనివారం గ్రామ సచివాలయంలో ఆమె మాట్లాడుతూ జాబితాలను మూడు సచివాలయాల వద్ద నోటీసు బోర్డులో పెట్టామన్నారు. ప్రతి ఒక్కరికి తెలిసేందుకు టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయించామన్నారు. ఎస్సీ కులస్తులు జాబితాలను సచివాలయాలకు వెళ్లి ఈనెల ఏడో తేదీలోపు చూసుకోవాలని కార్యదర్శి కోరారు. టామ్ టామ్ ప్రచారకుడు మద్దాభూషణం గ్రామంలో నిర్వహించారు.

## ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

- **పథకాన్ని ప్రారంభించిన జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి)**
- **విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో సహపంక్తి భోజనం చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**



**ఏలూరు, జనవరి, 4 (జనస్వరం) :** ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)లతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి, చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యే ప్రథమ ప్రాధాన్యతగా చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కె.వెట్రిసెల్వి సూచించారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, ప్రతీ విద్యార్థి కష్టంతో కాక ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్లాలన్నారు. ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' ద్వారా విద్యార్థులకు శనివారం నుండి భోజనం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 19 కళాశాలల్లోని 3860 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' పథకం ద్వారా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు. కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి స్టడీ మెటీరియల్ కూడా అందించి, విద్యా బోధన చేస్తున్నారన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పాఠశాల విద్యార్థులతోపాటు కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందించడం శుభపరిణామమన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం సందర్భంగా కళాశాల విద్యార్థులు తమకు టాయిలెట్స్ సౌకర్యం, క్రీడా సౌకర్యం, పరికరాలు అందించాలని కలెక్టర్‌ను కోరగా వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందించడంపై విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, తహసీల్దార్ శేషగిరిరావు, ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ మెంబెర్ ఎస్.ఎం. ఆర్.పెదబాబు, కళాశాల ప్రిన్సిపాల్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలకు మహనీయుల పేర్లు.. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, జనవరి 4 (జనస్వరం) :** పథకాలకు మహనీయుల పేర్లు.. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఇప్పటివరకు పదో తరగతి వరకు నిర్వహించే వారిని ఈరోజు నుండి జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఈ భోజన పథకం వర్తిస్తుందని, దీనికి ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దానగుణం గల వ్యక్తుల పేర్లు ఏదైనా మంచి పథకాలకు పేర్లు పెట్టినట్లయితే వారిలోని మంచితనం మీరందరూ కూడా గ్రహించి రేపు పెద్దయిన తర్వాత మీరు కూడా దయ, కరుణ గుణాలతో పది మందికి సహాయం చేస్తారని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, డొక్కా సీతమ్మ బ్రిటిష్ పాలకుల కాలంలో రాజోలు, గన్నవరం, గోదావరి తీర ప్రాంతంలో పడవలపై ప్రయాణించే వారికి భోజనం వసతి కల్పించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని, అటువంటి డొక్కా సీతమ్మ పేరు ఇప్పటినుండి మధ్యాహ్న భోజన పథకానికి పెట్టడం సంతోషకరమన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన పేర్లు తప్ప ఎవరి పేర్లు పథకాలకు పెట్టడం చేతకాలేదని ఎద్దేవా చేశారు. జూనియర్ కళాశాల లోపల సిమెంట్ రోడ్డు వేయించడానికి నిధులు కేటాయిస్తున్నానని, మీరు కోరినట్టుగా కళాశాల ప్రాంగణంలో ఆడిటోరియం ఎంపీపీ అత్తులూరి నాగబాబు తండ్రి పేరిట నిర్మిస్తానని హామీ ఇచ్చారని, ఆడిటోరియం కూడా తొందరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. మీరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడపా భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, హైస్కూల్ హెడ్ మాస్టర్ ఏవీఎస్ రంగారావు, ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ రాంబాబు, అధ్యాపకులు ఎంవిఎస్ సుబ్బలక్ష్మి, పీవీఎస్ ప్రసాదరావు, ఎస్ సింహాచలం జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మాదిగల న్యాయమైన కోరిక

- **ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి**
- **జిల్లా మాదిగ నాయకుల కమిటీ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కి వినతిపత్రం సమర్పణ**





**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** ఎస్సీ వర్గీకరణ కులాల ఏక సభ్య కమిషన్ చైర్మన్, విశ్రాంతి ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్రా జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ తిక్కన సమావేశ మందిరంలో శనివారం ఆయనను టీడీపీ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య మాదిగ, జిల్లా కమిటీలో ఉన్న మాదిగ నాయకులతో కలిసి కమిషన్ చైర్మన్ కలిసి మాదిగల న్యాయమైన కోరిక అయినటువంటి ఎస్సీ వర్గీ కరణను వెంటనే చేయాలని, అనాదిగా వెనకబడి ఉన్నటువంటి మాదిగ జాతి ఉపకులాల అభివృద్ధికి దోహదపడాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1వ తేదీన ఎస్సీ కులాల ఏ, బీ, సీ, డీ వర్గీకరణ వారి ఉప కులాల జనాభా దామాషా ప్రకారం ఆయా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చినట్లు గుర్తు చేశారు. దానిని అమలు పరిచే క్రమంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్‌గా రాజీవ్ రంజాన్ మిశ్రా (విశ్రాంతి ఐఏఎస్)ని రాష్ట్ర ప్రభుత్వం నియమించారని, కమిషన్ చైర్మన్‌కి తమ న్యాయమైన కోరికలను విన్నవించినట్లు తెలిపారు. మాల సోదరులు వర్గీక రణ విషయంలో పొంతన లేని మాటలు మాట్లాడుతున్నారని, వారి వాదనలో వాస్తవం లేదని తెలి పారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇచ్చిన తీర్పును మాదిగల గౌరవిస్తున్నారని, కానీ మాల సాహోదరులు సుప్రీంకోర్టు తీర్పును కూడా వ్యతిరేకించడం మంచి పద్ధతి కాదని ఇకనైనా తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. ఎస్సీలో ఉన్నటువంటి 59 ఉప కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కువారపు నాగేశ్వరరావు, రూరల్ నియో జకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నందిపాటి ఇజ్రాయిల్, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పలి గల పెంచలయ్య, పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మోమిడి మురళీకృష్ణ, చల్లా భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# శిశు మందిర్ పాఠశాలలో ప్రారంభమైన ఖేల్ కూద్ పోటీలు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్నఎంపీ గోడం నగేష్.**
**ఎమ్మెల్యే రామారావ్ పటేల్**
**- సరస్వతీ శిశు మందిరాలతో సంస్కారవంతమైన విద్య ఎంపీ నగేష్**



**భైంసా, జనవరి 4 (జనస్వరం) :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసీ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా క్రీడాకారులను తయారు చేయాలని అదిలాబాద్ జిల్లా ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ సుభద్ర వాటికలోని జిల్లా స్థాయి ఖేల్ కూద్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపీ గోడం మాట్లాడుతూ సరస్వతి శిశు మందిరాల తో సంస్కారవంతమైన విద్య అందుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గోడం శనివారం సరస్వతి శిశుమందిర్ సుభద్ర వాటికలో జిల్లా స్థాయి ఖేల్ ఖుద్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపీ గొడం నగేష్ మాట్లాడారు. 1967 నుంచి నిర్మల్ జిల్లా నుంచి వరకు సరస్వతి శిశు మందిరాలు ప్రారంభమై ఈ రోజు రాష్ట్రమంతా పాఠశాలలు వెలిసి వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశెట్టి వార్ శిశు మందిరాలకు విశిష్ట సేవలు అందించాలని ఆలోచనలతో శిశు మందర్ పాఠశాల ఏర్పాటు చేశారని, ఈ ప్రాంత ప్రజలు దిగంబర్ మాశెట్టి వార్ ను ఎప్పుడు మర్చిపోలేరని కోరారు. తమ తల్లి స్మారకర్థం కోట్లాది రూపాయల విలువైన భూమి శిశు మందిరాలకు ఇవ్వడం ఆయన సేవకు నిదర్శమన్నారు. విద్యార్థులకు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆట పోటీల్లో గెలుపు ఓటములు సహజమని శిశు మందిర్ అభివృద్ధికి తమవంతుగా అన్ని విధాలుగా సాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. శిశు మందిర్ భవనం ప్రహరీ గోడకు నిర్మాణానికి నా వంతుగా కొన్ని నిధులు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా క్రీడాజ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం అదిలాబాద్ విభాగ్ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హరిస్మరణ్ రెడ్డి, మండల విద్యాధికారి సుభాష్, రమేష్ మాశెట్టి వార్ పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విడుదల



పులివెందుల, జనవరి 4 (జనస్వరం) : మండలంలోని నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుమ్మలపల్లె, పులివెందుల అర్బన్ పరిధిలోని జయమ్మ కాలనీ లో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. శనివారం ఆయిల్ బాల్స్‌ను మురుగు నీటిలో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో, పెద్ద పెద్ద మురికి కాలువలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు)ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ వేశారు. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ఆయా ప్రదేశాల్లో పదుల సంఖ్యలో ఆయిల్ బాల్స్ ను వదిలినట్లు వారు వివరించారు. దోమల నివారణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు ఇప్పటికే పలు గ్రామాలలో అయిల్ బాల్స్ చేయించినట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తాచెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సునీతా, ప్రశాంతి ఆశా కార్యకర్తలు సురేఖ, పద్మావతి పాల్గొన్నారు.

## నేడే ఉచిత హెల్త్ క్యాంప్ అండ్ డాక్టర్ కన్సల్టేషన్ : డాక్టర్ గీతిక



**హైదరాబాద్, జనవరి 4 (జనస్వరం) :** నూతన సంవత్సర కానుకగా ప్రజలకు మేలైన ఆరోగ్య రక్షణ కొరకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు, జూబ్లీహిల్స్, యూసుఫ్ గూడా డివిజన్లోని వెంకటగిరిలో ఉన్న “అమర క్లినిక్”లో ఫ్రీ హెల్త్ చెకప్ అలాగే ఫ్రీ డాక్టర్ కన్సల్టేషన్ నిర్వహిస్తున్నామని డాక్టర్ గీతిక తెలియజేశారు. ఈ ఉచిత హెల్త్ క్యాంప్ అలాగే కన్సల్టేషన్‌ను ప్రజలు సద్వినియోపరుచుకోవాలన్నారు.

## ఏకసభ్య కమీషన్ రాకతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాలతో దద్దరిల్లిన నెల్లూరు నగరం





**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై భారత సుప్రీంకోర్టు ఆగస్టు 1 తేదీన ఇచ్చినటువంటి అంతిమ తీర్పు ఫలితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించినటువంటి రాజీవ్ రంజన్ మిశ్రా శనివారం నెల్లూరుకు రావడంతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు డప్పుచప్పుడలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలోని జిల్లా లోని ప్రధానమైనటువంటి నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా తరలివచ్చి మరి కమిషన్ ముందు మాదిగల ఆకాంక్షను, బాధలను, ఆవేదనలు, మాదిగ మాదిగ ఉపకులాలకు వర్గీకరణ ఎంత అవసరమో మరి మాదిగలతో పాటు మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని వినతిపత్రాలు అధికసంఖ్యలో ఇచ్చారు. అనంతరం ఏకసభ్య కమీషన్‌కు తెలియజేశారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్ తిక్కన్న ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మన్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీరాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగ, గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎంఎస్పీ మహిళా ఇన్చార్జీ గేరా జానకి మాల, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మందసుజాత మాదిగ, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు, నాయకులు అదేవిధంగా అన్ని మండలాల నుండి వందలాది మంది మాదిగ మాదిగ ఉపకులాల నాయకులు పాల్గొన్నారు.

## అంధుల ఆరాధ్య దైవం లూయిష్ బ్రెయిలీ : తులసి రెడ్డి



**పులివెందుల, జనవరి 4 (జనస్వరం) :** లూయిష్ బ్రెయిలి అంధుల ఆరాధ్య దైవమని మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి అన్నారు. ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 25 కోట్ల మంది దృష్టి లోపంతో బాధ పడుతున్నారని, వీరందరికీ లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవం అన్నారు. 6 చుక్కల బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాలలో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు బ్రెయిలీ అన్నారు. బ్రెయిలీ పుట్టిన రోజైన జనవరి 4 వ తేదీని ఐక్య రాజ్య సమితి ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. 4 సంవత్సరాల ప్రాయంలో పూర్తిగా చూపు కొల్పోయినప్పటికీ, కేవలం 43 సంవత్సరాల జీవించినప్పటికీ ఆత్మ విశ్వాసంతో బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాలలో వెలుగు నింపిన లూయిస్ బ్రెయిలీ కారణ జన్ముడు అన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకమని తులసి రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరంలో తనయుడితో కలిసి పర్యటించిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం

**- మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్**
**- బాపనమ్మా ఎంపీపీ పర్వత రాజబాబులను కలిసిన ముద్రగడ**



**శంఖవరం, జనవరి 4 (జనస్వరం) :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర నాయకుడు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పేరెన్నికగన్న శంఖవరం గ్రామంలో శనివారం పర్యటించారు. తొలుతగా స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ గృహానికి వెళ్ళిన ముద్రగడను ప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ గృహానికి చేరుకున్న ముద్రగడ మాజీ ఎమ్మెల్యే బాపనమ్మతోపాటు, శంఖవరం మండల అధ్యక్షుడు పర్వత రాజబాబు దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసీపీకి సంబంధించిన విషయాలపై కాసేపు చర్చించినట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఏది ఏమైనా ముద్రగడ తనయుడు గిరిబాబుకు వైసిపి కో ఆర్డినేటర్‌గా నియమితుడైన అనంతరం తొలిసారిగా గిరిబాబుతో కలిసి పర్వత వారి గృహాలకు వెళ్ళి మర్యాద పూర్వకంగా కలవడం, వారికి తన తనయుడిని పరిచయం చేయడం ప్రజల్లో చర్చలకు తెరతీసింది. ముద్రగడకు తన తనయుడితో బాపనమ్మ గృహానికి వచ్చినప్పుడు అక్కడ స్థానికంగా ఉన్నవారంతా ఆశక్తిగా తిలకించి, ముద్రగడ పద్మనాభం అంటూ ఆశ్చర్యకరంగా చూడడం విశేషం. ప్రత్తిపాడు నియోజకవర్గంలో 4 దఫాలు ఎమ్మెల్యేగానూ, రెండు సార్లు మంత్రిగానూ, ఒక దఫా ఎంపీగానూ పనిచేయడంతో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ముద్రగడ నియోజకవర్గంగా పేర్కొనేవారనడంలో ఎటువంటి సందేహం లేదు. నియోజకవర్గంలో ముద్రగడ సుపరిచితుడే కావడంతో ఆయనపై గల అభిమానం తనయుడు గిరిబాబుకు కలిసి వస్తుందని పలువురు అనుకుంటున్నారు. కార్యక్రమంలో గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, గౌతు స్వామి ముద్రగడ వెంట పాల్గొన్నారు.

## పోలవరం ముంపుపై అధ్యయనం

**- నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
**- గోదావరి-బనకచర్ల అనుసంధానంపై..**
**- అభ్యంతరాలను ఏపీ సీఎస్ దృషికి తీసుకెళ్లాలి**
**- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**



**హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) :** ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో తెలంగాణలో ఏర్పడే ముంపుపై ఐఐటీ హైదరాబాద్‌తో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి నెల రోజుల్లో సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఐఐటీ హైదరాబాద్‌తో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్దేశించారు. శనివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్‌తో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయించాలన్నారు. కాగా, పోలవరం ప్రాజెక్టులో 150 అడుగుల గరిష్ఠ నీటిమట్టం దాకా నీటిని నిల్వ చేస్తే తెలంగాణ భూభాగంలోని ముర్రేడువాగు, కిన్నెరసాని నదులతో పడే ప్రభావంపై సర్వే చేసి, ముంపు ప్రాంతాలను గుర్తించడానికి ఆంధ్ర ముందుకొచ్చిందని అధికారులు సీఎంకు నివేదించారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి నిల్వ ఉంటే.. కిన్నెరసాని, ముర్రేడువాగు నదుల నీరు గోదావరిలోకి సాఫీగా ప్రవహించదని, దీంతో ఈ వరద పంట పొలాలను ముంచెత్తుతుందని పేర్కొన్నారు. దీనిపై సర్వే చేసి చర్యలు తీసుకోవాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలకు అనుగుణంగా నాలుగుసార్లు కేంద్ర జలవనరుల సంఘం సాంకేతిక కమిటీ సమావేశమయిందని వివరించారు. పోలవరం బ్యాక్‌వాటర్‌తో 954 ఎకరాలు ముంపునకు గురవుతాయని, అంతేకాకుండా భద్రాచలం ఆలయంతోపాటు మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్‌పై ప్రభావం పడే అవకాశాలున్నాయని అధికారులు సీఎంకు గుర్తు చేశారు. 1986లో గోదావరికి 27 లక్షల క్యూసెక్కుల వరద వస్తే.. భద్రాచలం వద్ద 76.5 అడుగుల ఎత్తుతో నది ప్రవహించిందని, అదే 2022 ఆగస్టులో 24.50 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. 71 అడుగుల ఎత్తుతో గోదావరి ప్రవహించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 2022లో వచ్చిన వరదతో ఏకంగా 106 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, 16 వేల ఇళ్లు నీట మునిగాయని వివరించారు. 1986లో వచ్చిన వరద కన్నా 2022 ఆగస్టు వరద తక్కువే ఉన్నప్పటికీ ముంపు అధికంగా ఉందని గుర్తు చేశారు. దాంతో సమగ్ర అధ్యయనం కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సర్వే చేసి, ఒక అభిప్రాయానికి రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల అనుసంధానాన్ని కూడా అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వరద జలాల ఆధారంగా ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని, దీనికి ఇప్పటిదాకా ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. అనుమతుల కోసం ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించిందని చెప్పారు. దీంతో ఈ విషయంలో అభ్యంతరాలు ఏమున్నా ఏపీ సీఎస్ దృష్టికి తీసుకెళ్లాలని సీఎం అన్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటే.. వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు.

## సుమన్ టీవి అన్నమయ్య జిల్లా ప్రధమ వార్షికోత్సవం - డైరీ ఆవిష్కరణ





**మదనపల్లె, జనవరి 4 (జనస్వరం) :** సుమన్ టీవి అన్నమయ్య జిల్లా ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా మదనపల్లెలో ఘనంగా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సుమన్ టీవి మదనపల్లె నిర్వాహకులు కొక్కంటి ఈశ్వర్, సిరివేలు చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష, రాష్ట్ర టీడీపీ యువత అధ్యక్షులు శ్రీరాం చిన్న బాబు, టౌన్ బ్యాంకు చేర్మేన్ విద్యాసాగర్, జనసేన రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ దారం అనిత, తంబళ్లపల్లె ఇంచార్జి జయచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం అబ్జర్వర్ మల్లికార్జున, మదనపల్లె జనసేన నాయకులు రామాంజనేయులు, దారం హరిప్రసాద్ తదితర టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథులు డైరీని ఆవిష్కరించి, సుమన్ టీవి అప్రతిహత సేవలను ప్రశంసించారు. వారు ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిక, సామాజిక, విద్యా రంగాలలో జరిగిన పురోగతిని ప్రేరేపించే చర్యగా అభిప్రాయపడుతూ, సామాజిక సేవలకు మార్గదర్శకంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ప్రారంభం



**కూనవరం, జనవరి 4 (జనస్వరం) :** ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని నిర్ణయించింది. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం.. ఫలితాల మెరుగుదలలో భాగంగా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆ కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ టీడీపీ నాయకులు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రం అంతట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించి ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, పౌష్టికాహారాన్ని అందించే మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చంద్రబాబు హయాంలో తీసుకువచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని, గత వైసీపీ ప్రభుత్వం తొలగించింది, అయితే నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు విద్య శాఖ మంత్రిగా తిరిగి మరల డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బి ప్రకాష్ రావు, చెలికాని ఉమా, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, బీజేపీ సీనియర్ నాయకులు రామారావు, మల్లంపల్లి హేమంత్, గడ్డిపాటి ప్రసాద్, షరీఫ్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా నిందితుడికి 4 ఏళ్ళు జైలు శిక్ష

### చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కుర్మారావు



**చింతపల్లి, జనవరి 4 (జనస్వరం) :** 2013 ఏడాదిలో మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ గంజాయితో పట్టుబడిన భార్య భర్తలు ఇద్దరికీ నాలుగేళ్ల జైలు శిక్ష, 10 వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ జె కుర్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013వ సం.లో మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి అక్రమంగా 10 కిలోల గంజాయి తరలిస్తూ మండలంలోని చిట్రాలగొప్ప గ్రామ సమీపంలో పట్టుబడిన అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన తాడి అప్పలనాయుడు, తాడి లక్ష్మి దంపతులిద్దరికీ నాలు గేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ విశాఖపట్నం జిల్లా కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ పరిణామంతో ఆ దంపతులిద్దరూ జైలుకి వెళ్ళటం వల్ల ఆ కుటుంబం రోడ్డున పడిందని, కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలతో పట్టుబడి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఆయన కోరారు. గంజాయిని సాగు, అక్రమ రవాణాకు ప్రోత్సహించిన, పాల్గొన్న కఠినమైన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పర్యావరణాన్ని హరించే ప్లాస్టిక్ వాడొద్దు




**జగ్గంపేట, జనవరి 4 (జనస్వరం) :** రేపటి తరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని పరిరక్షించాలని అక్షర విద్యా సంస్థల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. స్టూడెంట్ లెడ్ మూవ్మెంట్ (విద్యార్థి నాయకత్వంలో ఉద్యమం) కార్యక్రమంలో భాగంగా అక్షరవిద్యా సంస్థల కరస్పాండెంట్ ఆళ్ళ రవి కిషోర్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని హరించే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని సూచిస్తూ జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శనివారం మానవహారం నిర్వహించారు. తొలుతగా విద్యార్థులు దుకాణాల వద్దకు ప్లకార్డులతో అవగహన కల్పించి ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మీరు అమ్మే సరుకులు ప్లాస్టిక్ కవర్లకు బదులు క్లాత్ కవర్లు ఇవ్వాలని, పేపర్ కవర్లు ఉపయోగించాలని దుకాణ దారులకు సూచించారు. అలాగే మార్కెట్‌లోకి వచ్చిన వారికి ప్లాస్టిక్ కవర్లపై అవగహన కల్పించి క్లాత్ కవర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంతో విద్యా ప్రమాణాలు మెరుగు

### సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్





**చింతపల్లి, జనవరి 4 (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో డే స్కాలర్ కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పాడేరు సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రోజు నుండి ప్రవేశ పెట్టిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాయింట్ కలెక్టర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం అమలుతో విద్యార్థులు మధ్యాహ్నం సమయం వృధా చేసుకునే అవకాశం లేకుండా ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాధించడానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా భోజన సమయం అదనంగా మిగులుతుందని, దీంతో విద్యా ప్రమాణాలు కూడా మరింత మెరుగుపడి నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా డ్రాప్ అవుట్ సంఖ్య తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పథకం అమలుకు చర్యలు తీసుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, ఉన్నత విద్యాశాఖాధికారులకు జేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవింద్, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియ పుష్పలత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పీసా కమిటీ ఎన్నికలు

- 15 గ్రామసభలు ఏకగ్రీవం, 6 చోట్ల పోటీ, మరో 8 పీసా ఎన్నికలు వాయిదా
- ఎంపీడీఓ శ్రీనివాసరావు





**చింతపల్లి, జనవరి 4 (జనస్వరం) :** మండలంలోని రెండవ రోజు నిర్వహించిన గ్రామ సభల పీసా కమిటీ ఎన్నికలు సజావుగా సాగాయని ఎంపీడీఓ యు.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల పరిధిలోని 29 గ్రామసభలకు పీసా ఎన్నికలను శనివారం నిర్వహించగా 15 గ్రామ సభలు ఏకగ్రీవం అయ్యాయని, అందులో 6 గ్రామ సభలకు పోటీ జరిగిందని, మరో 8 గ్రామ సభ లలో 1/3వ వంతు ఓటర్లు లేక వాయిదా పడినట్లు తెలిపారు. చిన్నగడ్డ, చెరుకుంపాలు, తాజంగి, రాజేంద్రపురం, ఎర్రవరం, ఎర్ర బొమ్మలు, పకాబు, బౌడ గ్రామసభలలో 1/3వ వంతు ఓటర్లు లేకపోవడంతో ఎన్నికలను వాయిదా వేయడం జరిగిందన్నారు. వాయిదా పడిన పీసా గ్రామసభలకు ఏడవ తేదీలోగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండలంలో నిర్వహించిన గ్రామ సభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, నేడు నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు సహకరించి ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియ పుష్పలత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు.. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తాయి

- విద్యార్థులలో సైన్స్ పట్ల మరింత ఆసక్తి పెంచి, భావి శాస్త్రవేత్తలుగా రూపొందించాలి
- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి
- కొవ్వలిలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి






**దెందులూరు, జనవరి, 4 (జనస్వరం) :** ఏలూరు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనల పట్ల విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు పద్మశ్రీ సూచించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. రేపటి పౌరుల్ని ప్రతిభ కల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్ది దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వరదలు, రోడ్డు, అగ్నిప్రమాదాలు, జనసమ్మర్థం కలిగిన ప్రదేశాలలో ఏదైనా ప్రమాదాలు జరిగితే టెక్నాలజీ ద్వారా నివారించడం, రోడ్లు శాశ్వతంగా మరమ్మత్తులకు గురికాకుండా, చెత్తను పర్యావరణహితంగా నిర్మూలించడం వంటి అనేక సామజిక అంశాలపై చిన్నతనంలోనే పరిశోధనలు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇటువంటి కార్యక్రమంలో తాను పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక అంశాలలో ఉత్తమమైన 81 ప్రదర్శనలను జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో ప్రదర్శించినట్లు తెలిపారు. వీటిలో ఉత్తమమైన వాటిని రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించేలా విద్యార్థులలో ప్రేరణ కలిగించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా విద్యా శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ సుమతి, ఎంపిడిఓ శ్రీదేవి, డిప్యూటీ డీఈఓ రామన్నదొర, జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎల్ఎన్‌విజి శర్మ, సర్పంచ్ మధులత, ఉప సర్పంచ్ జి. కొండలరావు, పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గణేష్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాల్లో వెలుగు నింపిన లూయిస్ బ్రెయిలీ

### మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న 'ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం' జరుపుకుంటారని, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్మరించుకున్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా సమీపంలోని పార్కులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ ఉపాధ్యాయుడు బ్రెయిలీ అని, ఈ లిపిని అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తారని వివరించారు.

## రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్‌లో అన్నదాన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ పిఏ వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంవత్సరం క్రితం ఇదే రోజున జరిగిన యాక్సిడెంట్‌లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిఏ వెంకటేశ్వర్లు మరణించిన విషయం తెలిసిందే. తన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని క్యాన్సర్ హాస్పిటల్‌లో శనివారం అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించి.. అనంతరం క్యాన్సర్ హాస్పిటల్లోని బాధితులు, పేషంట్ అటెండర్లకు అన్నదానం చేశారు. ఇందులో వెంకటేశర్లు సతీమణి లక్ష్మి పాల్గొన్నారు.

## విచిత్ర రీతిలో గుడుంబా స్థావరాలపై మెరుపుదాడులు

- శ్రీను బాబు ఆధ్వర్యంలో చాకచక్యంగా సోదాలు
- పలు అటవీ ప్రాంతాల్లో సోదాలు
- భారీ ఎత్తున బెల్లపు ఊట ధ్వంసం



**కుక్కునూరు, జనవరి 4 (జనస్వరం) :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు, ఏలూరు జిల్లా వారి సంయుక్త ఆదేశాల మేరకు జిల్లా రైడ్‌లో భాగంగా జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది, ఈఎస్‌టిఎఫ్ ఎస్సై వారి సిబ్బంది కలిసి మండలంలో శ్రీధర, వేలేరు గ్రామంలో గ్రామ శివారు అటవీ ప్రాంతంలో, పాములేరు నది వద్దున ఉన్నా ఇసుక తిన్నెలలో సారాయి తయారీకి సిద్ధంగా ఉన్న 3600 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు.

## జిల్లా పరిషత్‌లో పలువురు ఆఫీస్ సబార్డినేట్‌లకు పదోన్నతులు



**ఏలూరు, జనవరి 4 (జనస్వరం) :** జిల్లా పరిషత్ యాజమాన్యంలో పలువురు ఆఫీస్ సబార్డినేట్‌లకు పదోన్నతల ఉత్తర్వులను జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి క్యాడర్లోను కాళీలు ఏర్పడిన వెనువెంటనే పదోన్నతులు అర్హత కలిగిన సిబ్బందికి కల్పిస్తున్నామని, నేటి వరకు ఇలా 46 మందికి వివిధ క్యాడర్లలో పదోన్నతులు కల్పించడం సంతోషాన్ని ఇచ్చిందని, ప్రతి ఉద్యోగి తాను పని చేసే సంస్థ కోసం పాటు పడాలని సంస్థ గౌరవాన్ని పెంచాలని కోరారు. ఉద్యోగులు మోహన్ రావు, నటరాజు, రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభం



**నల్లమాడ, జనవరి 4 (జనస్వరం) :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులకు డొక్క సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించారు. పేద విద్యార్థులకు ఎంతో ప్రయాణకరంగా ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నల్లమాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్ విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ రంగ నాయకులు, మండల అభివృద్ధి అధికారి ఇన్చార్జ్ రాబర్ట్ విల్సన్, మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ నరేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, నల్లమాడ గ్రామ సర్పంచ్ రమావత్ భారతి పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ గతంలో ఎన్నో కాలేజీలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం లేకపోవడం చేత చాలామంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేవారు కాదని, సాయంత్రం ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు పెట్టిన అన్నం తిని చదువుకునే వారమని, నేడు ప్రభుత్వాలు మంచి విద్య భోజనంతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించి ముందుకు వెళ్లడానికి అన్ని అవకాశాలను విద్యార్థులకు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు కాలేజీలకు ఆధ్యాపకులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, అబ్బాస్ ఖాన్, సలాంఖాన్, శ్రీరాములు, అరవిందు, జూనియర్ కాలేజీ ఆధ్యాపకులు గౌరీ, ఖలందర్, నారాయణ స్వామి, చలపతి, రాజశేఖర్, ఆంజనేయులు, రమేష్ బాబు, అలీఫ్ అబి, విశ్వనాథ్, పురుషోత్తం రెడ్డి, శివశంకర్, భారతి, లక్ష్మీదేవి, మండల రిసోర్స్ పర్సన్ హరి, టీడీపీ నాయకులు నితిన్ కుమార్, యనమల మధుసూదన్ నాయుడు, కొండ్రెడ్డి బయారెడ్డి, గందోడు శ్రీరాములు, పోరకల అభి తదితరులు పాల్గొన్నారు.


## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అంతట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించి ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, పౌష్టికాహారాన్ని అందించే మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చంద్రబాబు హయాంలో తీసుకువచ్చిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గత వైసీపీ ప్రభుత్వం తొలగించింది, అయితే నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు విద్య శాఖ మంత్రిగా తిరిగి మరల డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టీడీపీ నాయకులు రాపూరు శేఖర్, పముజుల గోపాలయ్య, అన్నం సుధాకర్ గౌడ్, సౌత్ మోపూర్ నీటి సంఘం చైర్మన్ తుళ్లూరు రామయ్య, భాస్కర్, సౌత్ మోపూర్ నీటి సంఘం వైస్ చైర్మన్ అశోక్, వెంకయ్య, వెంకటేశ్వర్లు, తిప్పన కామాక్షయ్య, నరసయ్య, సుధాకర్, పముజుల రాజేష్, సునీల్, విజయ్ భారత్, రాపూరు రవి, దొబ్బగుంట వెంకటేశ్వర్లు, వెలసిరి మస్తాన్, గిరి, శివ, వంగపూడి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాతా సత్యనారాయణ లేని లోటు పూడ్చలేనిది

### కొఠారు అబ్బయ్య చౌదరి



**దెందులూరు, జనవరి 4 (జనస్వరం) :** పెదవేగి మండలం సీనియర్ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ తాతా సత్యనారాయణని కోల్పోవడం చాలా బాధ కలిగించిందని మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అన్నారు. తాతా సత్యనారాయణ వారి పెద్దకార్యం సందర్భంగా ఆయన మంచితనం, ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించిన తీరు, ఎన్నో సమస్యలను తీర్చిన విధానాలను మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన విషయాలను తాను గుర్తు చేసుకుంటున్నట్లు అబ్బయ్య చౌదరి తెలియజేశారు. తాతా సత్యనారాయణ కోడలు తాతా రమ్య, ఎంపీపీగా, ఆయన కుమారుడు వైద్యులుగా ప్రజాసేవలో ఆదర్శంగా భాగస్వామ్యం తీసుకున్నందుకు వారిని అభినందిస్తూ, తాతా సత్యనారాయణ మరణం పట్ల చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు అబ్బయ్య చౌదరి తెలిపారు.

# డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు వరం లాంటిది

**ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**



**బాపట్ల, జనవరి 4 (జనస్వరం) :** డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడాన్ని బట్టి, ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చని, డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు ప్రారంభించి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, ఇప్పటి వరకూ లేని విధంగా, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా, మధ్యాహ్న బడి భోజనం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగమని, కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్యపెరు గుతుందన్న ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. మాది ప్రజల ప్రభుత్వమని, మంచి చేసే ప్రభుత్వం, విద్యవికాసం కోసం చర్యలు తీసుకునే ప్రభుత్వమని, విద్యార్థుల ఆకలి తీర్చడం ఒక్కటే మాలక్ష్యం కాదని, రుచికరమైన, ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం మా ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లను గౌరవిస్తూ, ఆయా ప్రాంత ఆహార పదార్థాలను, ఆయా స్కూళ్లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా అందిస్తున్నామని, విద్యార్థుల ఆకలి తీర్చే మిడ్ డే మీల్స్, పోషకాహార లోపాన్ని నివారించి, విద్యార్థులను ఆరోగ్యంగా తీర్చిదిద్దేలా భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఉత్తమ అభ్యాస ఫలితాలను సాధించడానికి, ఉపయోగపడుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని, ఇప్పుడు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ, మహాతల్లి డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం, మా ప్రభుత్వం ఈ పథకానికి, ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 44,119 పాఠశాలల ద్వారా 33,81,041 విద్యార్థులకు మిడ్ డే మీల్స్ అందిస్తున్నామని, 14 జిల్లాల్లో 23 సెంట్రలైజ్డ్ కిచెన్స్ ద్వారా 6 ఎన్జీవోలు, ఎండిఎంలను అందజేస్తున్నాయన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజనం కోసం, కేంద్ర ప్రభుత్వం 432కోట్లు ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం 1422కోట్లు ఇస్తోందని, మొత్తంగా ఏడాదికి రూ. 1854 కోట్లతో పథకాన్ని సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు 6 రోజులు, ఆరు రకాల మెనూ వండి వడ్డిస్తున్నామన్నారు. విద్యార్థులకు వారానికోసారి, 5 రోజులు ఉడికించిన గుడ్డు, 3 రోజులు వేరుశెనగ బెల్లం చిక్కీ, 3 రోజులు రాగి జావ అందిస్తున్నామని వివరించారు. పబ్లిసిటీ, ఆర్భాటాలు లేకుండా రియాలిటీకి దగ్గరగా విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, టీచర్లు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలతో చర్చించి, వారి అభిప్రాయాల మేరకు, మా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని, విద్యార్థులకు అందించే ఆహారం మెనూలో, వారు కోరిన మార్పులు చేసేందుకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహించామన్నారు. న్యూట్రి షనిస్టులు, వైద్యులు, నిపుణుల నుండి, అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకున్నామని, ప్రాంతాల వారీగా ఇష్టంగా తినే ఆహారపదార్థాలను, వారి ముందు ఉంచామన్నారు. స్థానికంగా లభించే పదార్థాలు, ప్రాంతీయ ఆహారపు అలవాట్లు, రుచి, వాటిలో పోషక విలువలను, నిపుణులు గుర్తించిన తరువాతే, మెనూలో మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని, పకడ్బందీగా అమలు చేయడానికి, పాఠశాల స్థాయి, గ్రామ స్థాయి, థర్డ్ పార్టీ, రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం, 4 అంచెల నిర్మాణాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఐఎంఎంఎస్ యాప్, డ్యాష్ బోర్డ్ ద్వారా, తనిఖీలను పర్యవేక్షిస్తున్నామన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలు, గుడ్లు సరఫరా కోసం, టెండర్లు పిలిచి, పారదర్శకంగా సరఫరా దారులను ఖరారు చేశామన్నారు. గత టెండర్లతో పోల్చితే, గుడ్ల రవాణా ఖర్చు 25శాతానికి తగ్గిందని, పాఠశాలలకు గుడ్లు సకాలంలో సరఫరా అవుతున్నాయో, లేదో, అని పర్యవేక్షణ కోసం, జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ పెట్టామని తెలిపారు.

## వన్‌మాన్ కమిషన్‌కు అర్జీల వెల్లువ

- ఎస్సీ కులాల ఉపవర్గీకరణపై అర్జీలు స్వీకరించిన చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా
- ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు
- 363 అర్జీలను అందజేసిన ఎస్సీ పౌరులు, కుల సంఘాలు



**నెల్లూరు, జనవరి 4 (జనస్వరం) :** ఎస్సీ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించినందుకు నెల్లూరుకు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఎస్సీప్రజలు, కుల సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో అర్జీలు అందజేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ కులాల ఉప వర్గీకరణపై జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి అధికారులతో కమిషన్ చైర్మన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ ప్రజలు, సంఘాల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. పలువురు కుల సంఘాల నేతలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమని, వెనుకబాటుతనానికి అది పరిష్కారం చూపదని కొందరు అర్జీలు అందజేశారు. ఎస్సీలు ఐక్యంగా ఉండాలని, కులగణన పక్కాగా చేపట్టాలని పలువురు కోరారు. ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలేయర్ సమ్మతం కాదని అర్జీలు అందజేశారు. వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని, రెండు కులాలు ఐక్యంగా కలిసి ఉండడం లేదని కుల సంఘాల నాయకులు కమిషన్‌కు వినతి పత్రాలు అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కే కట్టుబడి వుండాలని కోరారు. 2021 జనాభా లెక్కలను సమగ్రంగా లెక్కించి కులగణన చేపట్టాలని పలువురు నాయకులు కమిషన్ చైర్మన్‌కు వివరించారు. మొత్తం 363 అర్జీలను కమిషన్ చైర్మన్ కు అందజేశారు. దళిత క్రిస్టియన్లను కూడా ఎస్సీలుగా ప్రకటించాలని కోరారు. 85 శాతం మంది మాలలు ఉద్యోగులుగా ఉంటే, కేవలం 15 శాతం మాత్రమే మాదిగలు ఉద్యోగులుగా ఉన్నారని, వెంటనే వర్గీకరణ చేపట్టాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నియమించిన కమిషన్లు అన్నీ కూడా వర్గీకరణకు అనుకూలంగానే తమ నివేదికలు అందించాయని కూడా చైర్మన్‌కు కుల సంఘ నేతలు విన్నవించారు. వర్గీకరణను అడ్డుకోవడం మంచిది కాదన్నారు. నెల్లూరు జిల్లాలో ఎస్సీల్లో లేని కులాలను పరిగణలోకి తీసుకోవద్దని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టడంతో చాలామంది లబ్ధి పొందారని, అనంతరం దీనిని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం నిలుపుదల చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎఎస్పీ సౌజన్య, డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి పాల్గొన్నారు.

## స్వయం ప్రభుత్వ హక్కులు అమలుకు కృషి

**పీసా ఉపాధ్యక్షుడు ఆనంద్ కుమార్, కార్యదర్శి లక్ష్మణరావు**



**చింతపల్లి, జనవరి 4 (జనస్వరం) :** షెడ్యూల్ ప్రాంతంలో స్వయం ప్రభుత్వ హక్కులు చట్టాలు అమలుతో పాటు గ్రామ సభల ద్వారా గ్రామాలను అభివృద్ధికి తోడ్పడుతామని కృష్ణపురం పీసా ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా ఎన్నికైన మాతే ఆనంద్ కుమార్, పాంగి లక్ష్మణరావు అన్నారు. శనివారం మండలంలోని కృష్ణాపురం మండల పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన పీసా ఎన్నికల పోలింగ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి వెంకటరమణి స్థానిక సర్పంచ్ సమీడి గోపాల్ సమక్షంలో పీసా ఎన్నిక నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టంతో సమన్వయం చేసుకొని పీసా చట్టాన్ని పటిష్టంగా అమలకు తమ వంతు కృషిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 3 సంవత్సరాలు వచ్చిన పిల్లలను అంగన్వాడీ స్కూల్‌లో చేర్చాలి



**యలమంచిలి, జనవరి 4 (జనస్వరం) :** మున్సిపాలిటీలో యర్రవరం-25 గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడీ స్కూల్‌లో శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా పోలీస్ మాట్లాడుతూ తల్లితండ్రులు అందరూ పిల్లలకి 3 సంవత్సరాలు వచ్చిన వెంటనే అంగన్వాడీ స్కూల్‌లో చేర్చాలని, గవర్నమెంట్ నుంచి వచ్చే పిండి పాలు తప్పకుండ పిల్లలకి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కర్రీ శ్రీను, కోఆపరేషన్ సభ్యులు ప్రగడ రమణ, సచివాలయం స్టాఫ్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం..

- డొక్కా సీతమ్మ భోజన పథకం పేద విద్యార్థులకు వరం.
- ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య



**చీరాల, జనవరి 4 (జనస్వరం) :** ప్రతి విద్యార్థికి ఉచిత మధ్యాహ్న భోజనం అందించడమే లక్ష్యంగా, డొక్కా సీతమ్మ భోజన పథకం అమలు అభినందనీయమని, పేద విద్యార్థులకు ఒక వరమని ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. స్థానిక వై.ఎ.ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందించాలనేదే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ల లక్ష్యమన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీర్చటమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కొండయ్య, హ్యాండ్ లూమ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలతలు భోజనం చేశారు. తొలుత ఎమ్మెల్యే కొండయ్యని, కాలేజ్ యాజమాన్యం, గజమాలతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ఏపీ హ్యాండ్లూమ్స్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, మున్సిపల్ కమిషనర్ రషీద్, చీరాల, పర్చూరు నియోజకవర్గాల టీడీపీ, జనసేన పార్టీల సమన్వయకర్త డాక్టర్ పొగడదండ రవికుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ విజయవంతం

**ముగిసిన ఐదు రోజుల వర్క్ షాప్**




**చీరాల, జనవరి 4 (జనస్వరం) :** చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో ఎ.డబ్ల్యూ.ఎస్. క్లౌడ్ కంప్యూటింగ్‌పై ఐదు రోజుల వర్క్ షాప్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావులు సంయుక్తంగా తెలిపారు. ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్‌పై 2024 డిసెంబర్ 30 నుండి ఈ నెల 4వ తేది వరకు ఐదు రోజుల వర్క్ షాప్‌ను, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాప్‌ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ట్రైనర్, రిసోర్స్ పర్సన్ సిహెచ్. గోపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో బి.టెక్, ఐ.ఒ.టి విభాగ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్‌లో క్లౌడ్ ఆధునిక సాఫ్ట్ వేర్ అప్లికేషన్స్‌లను, ఎలా ఉపయోగిస్తారో, విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులకు, ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్‌పై అవగాహన కల్పించి, వాటిపై ప్రయోగాలను నిర్వహించారని, ఐ.ఒ.టి. విభాగాధిపతి డాక్టర్ యస్.ఇంద్ర నీల్ పేర్కొన్నారు. విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్‌పై, అవగాహన ఉంటే, వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు, మరింత పెరుగుతాయన్నారు.

## హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలి

**జనసేన మండల నేత కొండేటి హనుమంతు**



**దెందులూరు, జనవరి 4 (జనస్వరం) :** గన్నవరంలో ఆదివారం జరిగే హైందవ శంఖారావాన్ని లక్షలాదిగా భక్తులు హాజరై విజయవంతం చేయాలని జనసేన దెందులూరు మండలం నాయకులు గోపన్నపాలెం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు అన్నారు. శనివారం గోపన్నపాలెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ అనేక ధార్మిక సంస్థలు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహాయ సహకారాలు కృషికి మద్దతుగా లక్షలాదిమంది హైందవ శంఖారావానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ఈదూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం

**మధ్యాహ్న భోజన పరిశీలనకు వెళ్ళిన బొబ్బేపల్లి సురేష్ నాయుడుకు అనుమతి నిరాకరణ**



**సర్వేపల్లి, జనవరి 4 (జనస్వరం) :** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, ఈదురు రామలింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఈదురు జడ్పీ హైస్కూల్)లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించేందుకు వెళ్లారు. అయితే, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వారిని అనుమతించడంలో నిరాకరించారు. సురేష్ నాయుడు, పాఠశాలలో పిల్లలు భోజనం చేసే విధానాన్ని పరిశీలించేందుకు స్కూల్ అధికారులను అడిగారు. అయితే, ప్రధానోపాధ్యాయుడు, "రాజకీయ నాయకులకు ఈ పరిశీలన హక్కు లేదు. మా అధికారులకు పర్మిషన్ లేదు" అని చెప్పారు. తల్లిదండ్రులు మాత్రమే పిల్లల భోజనం గురించి అడగగలరని వివరించారు. ఈ క్రమంలో, సురేష్ నాయుడు స్కూల్ కాంపౌండ్ నుంచి బయటకు వస్తున్నప్పుడు, ఎక్కువ శాతం పిల్లలు ఇంటి నుంచి తీసుకువచ్చిన బాక్స్‌లో భోజనం తింటున్నారని గమనించారు. ఇది విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సురేష్ నాయుడు, "ప్రభుత్వ పాఠశాలల్లో పెట్టే భోజనం కేవలం నిధుల కేటాయింపులోనే కాకుండా, పేద పిల్లల ఆరోగ్యం, శక్తిని బట్టి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ స్థాయి అధికారులు దానిని పరిశీలించి, మెరుగుపరచాలి" అని తెలిపారు. మానవహక్కులు, విద్యార్థుల ఆరోగ్యం, ప్రభుత్వ పాఠశాలల భోజనాలు గురించి స్పందించే అధికారం జనసేన పార్టీకి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు షేక్ రహీం, కావలి మస్తాన్, గిరీష్ చిన్న, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, జనవరి 4 (జనస్వరం) :** సమన్వయంతో స్థానిక సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శనివారం విమానాశ్రయంలో ఎయిర్పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు,విమానాశ్రయం నిర్వాహకుల మధ్య పరస్పర సహకారం ఉండాలని సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానా శ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డైరెక్టర్ వీరరాఘవ గ్రూప్ కమాండ్, విమానాశ్రయం డైరెక్టర్ సాయినాథరెడ్డి, అడ్మిన్ లక్ష్మీనారాయణ, ఆర్టీఓ సువర్ణ, డీఎస్పీలు విజయ కుమార్, ఎమ్మార్వో అనుపమ, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద,పి సుధాకర్, చంద్రనాయక్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి నవీన్ కుమార్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎస్ఎండి సాదిక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు బాలోత్సవంలో ఐగ్రో పాఠశాలకు 21 బహుమతులు



**నరసరావుపేట, జనవరి 4 (జనస్వరం) :** పిఎన్‌సి అండ్ కే.ఆర్.ఇనిస్టిట్యూషన్స్ ప్రాంగణంలో 2024 డిసెంబర్ 28, 29 తేదీలలో నిర్వహించబడిన పల్నాడు బాలోత్సవంలో వివిధ సాంస్కృతిక పోటీలలో ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు పాటల పోటీలు, స్పెల్ బి,ఫోక్ డాన్స్, క్లాసికల్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్, మెమొరీ కాంటెస్ట్, స్టోరీ టెల్లింగ్, మ్యాప్ పాయింటింగ్, పోస్టర్ ప్రజెంటేషన్, బుర్రకథ, క్విజ్ ఆయా సంస్కృతిక పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ అన్ని కలిపి 21 బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం చదువుకే కాక వివిధ రంగాలలో పిల్లలు రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నామని, చదువు, ఆట, పాటల విషయంలో టీచర్లు, మేనేజ్మెంట్ వారు చెప్పగానే సహకరిస్తున్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, బహుమతులు గెలిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు అమెరికా దేశం నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ ఈ విజయానికి కృషి చేసిన స్కూల్ మ్యూజిక్ టీచర్ మౌలాలి, డాన్స్ టీచర్ సుహాసిని, యాక్టివిటీస్ కోఆర్డినేటర్ మాధవి టీచర్, పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి బాలోత్సవం కమిటి వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ప్రిన్సిపల్ దివి శేషశాయి మాట్లాడుతూ పిల్లల పండుగ బాలోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు యస్.కె. జిలానీ మాలిక్, వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ యలమంచిలి మండలం ఉన్నత పాఠశాలల సందర్శన




**యలమంచిలి, జనవరి 4 (జనస్వరం) :** శనివారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ యలమంచిలిలో పది ఉన్నత పాఠశాలలు, కొక్కిరాపల్లి రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించి ఉపాధ్యాయ సమస్యలను విద్యా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని తక్షణమే పిఆర్సి ప్రకటించే వరకు ఐఆర్ ప్రకటించాలని విద్యాబోధన తెలుగు ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర విధుల నుండి తప్పించాలని యాప్స్ తగ్గించాలని విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలియజేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయు నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తారని ఉపాధ్యాయ ఓటర్లను అభ్యర్థించారు. ఈ పర్యటనలో ఏపీటీఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కేకేఎల్ఎన్ ధర్మారావు మాజీ అధ్యక్షులు ఎన్వి సూర్యనారాయణ రాష్ట్ర కౌన్సిలర్ కే.శ్రీనివాసరావు మండల అధ్యక్షులు బోడ్డెడ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మల్లిపాటి సత్యనారాయణ ఆడిట్ కమిటీ సభ్యులు కే వీరభద్రరావు బీ. లక్ష్మణరావు పి అప్పారావు,ఏ చంద్రశేఖర్, టీవీఎస్ ఎన్ మూర్తి, టీ కాశీలు, సిహెచ్ అప్పలరాజు, పి ప్రసాద్,బి సింహాచలం మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాసంస్కరణలో భాగమే ఇంటర్ విద్యార్థులకు భోజన పథకం

**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



**నంద్యాల జనవరి 4 (జనస్వరం) :** రాష్ట్రంలో విద్యాసంస్థలలో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం గొప్ప కార్యమని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ణి సబిహా పర్వీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రబాబు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యను పేద ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో ఈ పథకానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు మంత్రి నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా తో పాటు రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించామన్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398 సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు. వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో జీఓల జారీకి ప్రభుత్వం ఆదేశం

- గత ప్రభుత్వంలో రహస్య జీఓలు, నియంత పాలన
- తెలుగు భాష అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది
- కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్



**అనకాపల్లి, జనవరి 4 (జనస్వరం) :** ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో జీఓల జారీకి సంబంధించి, ఇక నుండి ప్రభుత్వం విడుదల చేసే అన్ని ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయం పట్ల అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ సామాన్యులకు ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, నిబంధనలు, సూచనలు ప్రజలకు తేలికగా అర్థమయ్యేందుకు ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ ఉత్తర్వులు జారీ చేయాలని, అన్ని శాఖలను ఆదేశించిన తీరు పారదర్శకతకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహస్య జీఓలు అనేక అవినీతి ఆరోపణలతో, తప్పుడు నిర్ణయాలతో నియంతల వ్యవహరించాలని దుయ్యబట్టారు. జీవోలను తెలుగులోకి అనువదించే బాధ్యతలను డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్స్‌కు అప్ప గించిన నిర్ణయం ఆయా శాఖలు విడుదల చేసిన జీవోలను ట్రాన్స్‌లేషన్ విభాగం రెండు రోజుల్లో అనువదించి సంబంధిత శాఖలకు పంపించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టుగా, సచివాలయంలోని అన్ని శాఖల జీవోలను తెలుగులో కూడా అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. తెలుగు భాషపై ఉన్న గౌరవాన్ని కూటమి ప్రభుత్వం మరోసారి చాటుకుందని, తెలుగు భాష అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## పాఠశాల ర్యాంకింగ్ ను మెరుగుపరచుకోండి

- పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచండి
- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల, జనవరి 4 (జనస్వరం) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి పాఠశాల ర్యాంకింగ్‌ను మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాఠశాల ర్యాంకింగ్, పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈఓ పి.జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి సమగ్ర శిక్ష ఏపీసీ ప్రేమంత కుమార్ సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థుల అభ్యాస పనితీరు, టాయిలెట్లు, తాగునీటి వసతి, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీ బుక్స్, ఇష్యూ రిజిస్టర్ తదితర చిన్న చిన్న మౌలిక సదుపాయాలపై పాఠశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు అనుగుణంగా పాఠశాలల రేటింగ్ స్థాయిని మెరుగుపరుచుకోవాలని హెడ్మాస్టర్లను సూచించారు. పాఠశాలలో చిన్న చిన్న మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని వసతుల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తాను ఇకపై పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో పాఠశాలల రాంకింగ్‌ను హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులతో సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణత శాతంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చేవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల అంశంపై ప్రతివారం సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## కొల్లేరు సరస్సులోని ఆక్రమణలను తొలగించండి

**డిప్యూటీ సీఎం పవన్‌కి సామాజిక కార్యకర్త విన్నపం**



**కైకలూరు, జనవరి 4 (జనస్వరం) :** కొల్లేరు సరస్సులోని ఆక్రమణలను, అనధికార చెరువులను తొలగించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ విన్న వించారు. ఏలూరు జిల్లా, కొల్లేరు సరస్సు, వన్యప్రాణుల అభయారణ్యం ఏల్లూరు జిల్లాలోని ఏలూరు, ఉంగుటూరు, పెదపాడు, దెందులూరు, ఆకివీడు, నిడమర్రు, భీమడోలు, కైకలూరు, మండవల్లి తదితర మండలాల్లో 30,855 హెక్టార్లలో విస్తరించి ఉంది. కొల్లేరు సరస్సులో బుడమేరు మేజరు డ్రయిన్‌తో పాటు తమ్మిలేరు, రామిలేరు వంటి 67 గుర్తింపు పొందిన డ్రయిన్లు గుర్తింపు పొందని 46 డ్రయన్లలోని డ్రయినేజి నీరు కలుస్తుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు "ఆపరేషన్ కొల్లేరు" పేరుతో 2006వ సంవత్సరంలో 1776 చెరువులను తొలగించినప్పటికీ తరువాత 1776 చెరువుల తోపాటు వేలాది ఎకరాల్లో అనధికార చెరువులతో కొల్లేరు సరస్సు నిండిపోయి, బుడమేరు డ్రయిన్లోలో నీరు కొల్లేరు సరస్సులోకి వెళ్ళని కారణంగా సెప్టెంబరు 2024లో కురిసిన వర్షాలకు విజయవాడ నగరం మునిగి 6 లక్షల మంది నిరాశ్రయులైయ్యారు. కొల్లేరు సరస్సులో వేలాది ఏకరాల అన ధికార చెరువులను తొలగించటానికి, ఆ ఆక్రమణలకు కారకులకైన అటవీశాఖ అధికారులపై తగిన క్రిమినల్ చర్యలు సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 120 జీవో కు విరుద్ధంగా విద్యుత్ సర్వీసులు చెరువులకు మంజూరు చేసిన విద్యుత్ శాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలను కుందన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయనగరం తీసుకోవాల్సిందిగా లోకాయుక్తలో విన్నవించారు.

## భక్తిశ్రద్ధలతో 20వ రోజు మేల్కొలుపు



**యలమంచిలి/రాంబిల్లి, జనవరి 4 (జనస్వరం) :** మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి శోభను సంతరించుకుంటున్నాయని, భక్తిశ్రద్ధలతో 20వ రోజు మేలుకొలుపులు జరుపుకుంటున్నామని "సమరసత సేవ ఫౌండేషన్" యలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. సమస్త విశ్వం మార్పు చెందుతూనే ఉంటుంది, కానీ ఏనాటికీ మార్పుచెందని వాడొకడున్నాడు.. అతడే భగవంతుడు, అతడే శాశ్వతుడు.. నీవు ఆయనను ఎంతగా సమీపిస్తే, అంతగా నీ మీద మాయాప్రభావం తగ్గిపోతుంది, ఆయనకు మరింత చేరువైనప్పుడు మాయను జయించగలమని, ఈ ధనుర్మాసంలో పూజ చేస్తే వెయ్యేళ్ళ పూజాఫలం దక్కుతుందన్నారు. ధనుర్మాసం మొదలు సంక్రాంతి వరకు నెలరోజులపాటు క్రమం తప్పకుండా హరినామ సంకీర్తనలతో దేవుళ్లను మేల్కొల్పే కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. కొత్తపేట గోవింద పాలెం పెద్దకలవలాపల్లి, వైలోవ, కేజీ పాలెం కొండవారిపాలెం, వాడ నరసాపురం, గోకవాడ, దిమిలి తదితరు గ్రామాల్లో మండల కన్వీనర్లు సూరాడ నూకరాజు, చింతకాయలు గగన్ కుమార్, కారే రాముడు, పూడి లక్ష్మి, బద్ది మంగ, సుబ్బలక్ష్మి, శేసెట్టి అప్పారావు, సత్యవతి, వెంకటలక్ష్మి, అప్పలకొండ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**పులివెందుల జనవరి 4 (జనస్వరం) :** ఆత్మహత్యకు పాల్పడిన ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం వైయస్సార్ కడప జిల్లా లింగాల మండలంలో చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల మండలం రామట్ల పల్లె గ్రామంలో డిసెంబరు 31వ తేదీన ఓ యువకుడిపై కొందరు దాడి చేసి గాయపరిచారు. ఈ అవమానం భరించలేక ఆ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కొందరు ఆ యువకుడిని వైద్య చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. కర్నూలులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఆ వ్యక్తి మృతి చెందినట్లు అతని బంధువులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదిలా ఉండగా వ్యక్తి ఆత్మహత్యపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రేమ కారణమని కొందరు పాత కక్షలు కారణమని మరికొందరు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.


## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



**శంఖవరం, జనవరి 4 (జనస్వరం) :** ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటూ, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ ఆపద్బాంధవుడిగా పేరుగాంచారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు శంఖవరం మండలం పెదమల్లాపురం గ్రామానికి చెందిన బలుం సుబ్రహ్మణ్యం, బోడోజు వెంకటరమణ (రమణ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం మురళీకృష్ణంరాజు పెదమల్లాపురం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు రూ.5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించి నిత్యావసర సరుకులు అందజేశారు. ముదునూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులకు, పేద ప్రజల కష్ట, సుఖాల్లో పాలుపంచుకుంటానని, ఆపదలో ఉన్న కుటుంబాన్ని కుటుంబ సభ్యునిగా ఆదుకుంటానని మురళీకృష్ణంరాజు అన్నారు. ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా ముదునూరి చేస్తున్న సేవలకు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగదేవి చెంచుబాబు, మేకల సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, నారాయణ, దిడ్డి సత్యనారాయణ, రాములమ్మ, గణేష్, మల్లికార్జున్ రావు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగ డ్రైవర్లు, కార్మికుల జిల్లా సదస్సు జయప్రదం చేయండి

**సీఐటీయూ యలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ**




**యలమంచిలి, జనవరి 4 (జనస్వరం) :** దేశ ఆర్థిక వ్యవస్థలో రోడ్డు రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని. ఈ రంగంలో పనిచేసే ఆటో, మోటర్, బస్, లారీ, వ్యాన్లు ద్వారా ప్రయాణికులను సరుకులను చేరవేస్తున్నారని, వీరి సమస్యలు పరిష్కారానికి జనవరి 5న అనకాపల్లిలో జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా అఖిల భారత రోడ్ టాన్స్ పోర్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య రాష్ట్ర నాయకులు ఈ సదస్సులో పాల్గొని మాట్లాడతారని, ఈ సదస్సుని డ్రైవర్లు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శివాజి పిలుపునిచ్చారు. సదస్సు కరపత్రాన్ని యలమంచిలి దిమిలి ఆటో స్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ యలమంచిలి మండల కన్వీనర్ ఎం.శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు గంగాధర్, ఆటో కార్మికులు లోవరాజు, అనిల్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి తులసీరావుకు నివాళి



**యలమంచిలి, జనవరి 4 (జనస్వరం) :** విశాఖ డేయిరీ పూర్వ చైర్మన్ ఆడారి తులసీరావు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని శనివారం తులసి ఘాట్లో ఆయన విగ్రహం వద్ద కుమారుడు విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, కుమార్తె మునిసిపల్ చైర్పర్సన్ పిల్లా రమాకుమారి, అల్లుడు రామకృష్ణ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 32 ఏళ్లు యలమంచిలి సర్పంచిగా, విశాఖ డెయిరీ చైర్మన్‌గా తులసిరావు చేసిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గుర్తుచేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. తులసి నగర్లో భూలోకమాంబ గుడి వద్ద తులసి రావు చిత్రపటం పెట్టుకుని గ్రామస్తులంతా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు, కూటమి నాయకులు ఆడారి శ్రీధర్, అనకాపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైదరావు, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, ఆడారి పూరి జగన్నాథం, పిల్లా సూరిబాబు, పాల సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, డైరీ సిబ్బంది, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం



**సీలేరు, జనవరి 4 (జనస్వరం) :** సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు స్కూలుకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకం కూటమి ప్రభుత్వం వచ్చాక కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభించిందని ఈ మధ్యాహ్నం భోజన పథకానికి ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టడం చాలా సంతోషకరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వి శంకర్రావు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం వలన విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని, పౌష్టికాహార లోపం తగ్గుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్ విద్యారంగంలో సీలేరు కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. మొత్తం 95 మంది విద్యార్థులకు గాను 49 మంది హాస్టల్ వసతిని వినియోగించుకుంటున్నారని 46 మంది మాత్రమే మధ్యాహ్నం భోజన పథకానికి అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం విద్యార్థులుకు నాయకులు భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సిహెచ్ రాము, బాలకృష్ణ వి. రాము గ్రామ సర్పంచ్ పాంగి దుర్గో స్థానిక ఎంపిటిసి సామూర్తి, కళాశాల సిబ్బంది, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్ చాలా అవసరం


**నేడు డిజిటల్ యుగంలో వస్తున్న మార్పులను గమనించాలి**



**నంద్యాల, జనవరి 4 (జనస్వరం) :** నేటి యువత ఆధునికయుగంలో డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులను గమనించాలని కంప్యూటర్ సిల్స్ ప్రతి ఒక్క విద్యార్థికి చాలా అవసరమని శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం కళాశాలల ఆధ్వర్యంలో ఏపీ ఎస్ఎస్‌డిసిలు సంయుక్తంగా సర్టిఫికెట్ ప్రోగ్రాం కోర్స్ ఎంఎస్ ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అవశ్యకమైన కంప్యూటర్ నైపుణ్యాలతో తయారు చేయడానికి రూపొందించిన ఈ ప్రోగ్రామ్‌లో విద్యార్థుల నీకన్నా నైపుణ్యాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ప్రముఖ అతిథులు హాజరయ్యారు. ప్రస్తుత రోజుల్లో పోటీగా ఉన్న ఉద్యోగ మార్కెట్‌లో డిజిటల్ టూల్స్ నేర్చుకోవడం చాలా అవసరమని తెలిపారు. ఎంఎస్ ఆఫీస్‌లో నైపుణ్యాలు అనేక వృత్తి రంగాల్లో విజయం సాధించడానికి మూలాధారంగా ఉంటాయన్నారు. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జితో పాటు భవిష్యత్తులో వారి వృత్తులలో సాయపడేలా తయారు చేసిందన్నారు. ఎంఎస్ ఆఫీస్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లో వర్డ్, ఎక్సెల్, పవరపాయింట్, ఔట్ లుక్ వంటి ప్రోగ్రామ్స్, ఉంటాయని వివరించారు. సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కేవీవి సుబ్బయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ హెడ్ డాక్టర్ యువిఎస్ కుమార్ ఏపీ ఎస్ఎస్‌డిసి నాన్ టెక్నికల్ ఆఫీసర్ హుస్సేన్ భాష, ప్రోగ్రామ్ ఇంచార్జ్ సంపత్ కుమార్, కోఆర్డినేటర్ రెవతి, స్వాతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే లక్ష్యం, నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయం

**ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య**



**వేటపాలెం, జనవరి 4 (జనస్వరం) :** ప్రజాసంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ వినాయకపురం గ్రామంలో ఎన్.టి.ఆర్.ఫిష్ మార్కెట్‌ను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. ప్రాధాన్యతా క్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని, ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే, తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని, సమస్య సత్వర పరిష్కారానికి, తన వంతు కృషి చేస్తానన్నారు. తొలుత ఎమ్మెల్యే కొండయ్యకు వేటపాలెం మండల నాయకులు, ఘనంగా స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొమ్మిక పంచాయతీలో రెవెన్యూ సదస్సు




**కొయ్యూరు, జనవరి 4 (జనస్వరం) :** మండలంలోని కొమ్మిక పంచాయితీలో కొమ్మిక గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో కొమ్మిక పంచాయితీ ప్రజల నుండి పలు సమస్యలపైన అర్జీలు వచ్చాయి. వీటిని 45 రోజుల్లోనే సమస్యలు పరిష్కరిస్తామని, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, సర్వేలు చెప్పారు, ఎంతమందైతే అర్జీలు పెట్టారు వారందరూ డాక్యుమెంట్స్ క్లియర్ గా ఉంటే 45 రోజుల్లో మీ సమస్య పరిష్కరించబడుతుందని డిప్యూటీ తహసిల్దార్ చెప్పారు, అలాగే కూటమి నాయకులు మాట్లాడుతూ ఇటువంటి రెవెన్యూ సదస్సు పెట్టడం వల్ల ఎన్నో సంవత్సరాలుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని కూటమి నాయకులు నేతల దేవత అన్నారు. ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వం పెట్టినందుకు ప్రజలు తరపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు స్థానిక సర్పంచ్ సెగ్గే సూరిబాబు, ఎంపీటీసీ అర్జమ్మ, పంచాయతీ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.